MRR 69 TV


అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 66 | శనివారం 16 మే 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# మూడో బిడ్డ పుడితే రూ. 30 వేలు

## నాలుగో బిడ్డ పుట్టిన వెంటనే మరో రూ. 40 వేలు

## పిల్లలే మనకు సంపద

## గొడ్డలి పార్టీతో ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వేటు పడింది

## స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు









# ఆర్ట్స్ గ్రూపులకు ప్రాధాన్యత ఇవ్వాలి

## మంత్రి లోకేష్‌కు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ లేఖ

**(అంకుశం, అమరావతి, మే 16):**

ఆర్ట్స్ గ్రూపుల నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ శనివారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు లేఖ రాశారు. లేఖలో పేర్కొన్న అంశాలు ఇవా.. ఏపీలో ప్రస్తుత ం కొనసాగుతున్న కార్పొరేట్ విద్యా విధానం ప్రధానంగా ఎంపీసీ, బైపీసీ గ్రూపులకే పరిమితమై సీఈసీ, హెచ్ఈసీ, వంటి ఆర్ట్స్ సామాజిక శాస్త్రాల గ్రూపులకు సంబంధించి క్రమంగా నిర్లక్ష్యం చేస్తున్నారు. చాలా కార్పొరేట్ కళాశాలల్లో ఆర్ట్స్ గ్రూపులు ఉన్నట్లు ప్రకటించినప్పటికీ వాస్తవానికి అందులో అడ్మిషన్లు ఇవ్వకుండా విద్యార్థులను కేవలం ఇంజినీరింగ్, మెడికల్ గ్రూపుల వైపే మళ్లిస్తున్నాయి. విద్యను కేవలం మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాల కోణంలో చూసే యాంత్రిక విధానం పెరిగిపోతోందన్నారు. అదేవిధంగా తెలుగు భాషను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఏపీలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరం

## చంద్రబాబు చెప్పే సంపద సృష్టి ఇదేనా?

## ట్వీట్ చేసిన మాజీ సీఎం వైఎస్ జగన్



**(అంకుశం, అమరావతి, మే 16):**

ఏపీ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ట్వీట్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వ విధానాలు, అవినీతి వలనే ఆర్థిక వ్యవస్థ దెబ్బతినింది. "అభివద్దిలో దూసుకుపోతున్నామంటూ అబద్దపు ప్రచారం చేస్తున్నారు. ప్రజల దష్టిని మరల్చటానికే అభివద్ధి, సంపద సష్టి అంటూ ప్రచారం చేస్తున్నారు" అని వైఎస్ జగన్ నిలదీశారు. "2025--26 ఆర్థిక సంవత్సరపు కాగ్ నివేదికలు చూస్తే పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. కానీ చంద్రబాబు మాత్రం ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర డీఎస్డీపీ వద్దిరేటు 10.75శాతం నమోదయిందంటున్నారు. నిజానికి రాష్ట్ర ప్రభుత్వపు సొంత పన్ను ఆదాయాలు 3.22 శాతం తగ్గిపోయాయి. ఏదైనా రాష్ట్రం అభివద్ధి చెందుతుందంటే అక్కడ పెట్టుబడులు, వినియోగం పెరుగుతాయి. అందువల్ల ప్రభుత్వానికి పన్ను వసూళ్లు కూడా పెరుగుతాయి. కానీ ఏపీలో 3.22 శాతం తగ్గటం అంటే అర్థం ఏంటి?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. "మా ప్రభుత్వం చివరి సంవత్సరంలో రాష్ట్ర పన్నుల ఆదాయాలు రూ. 85,922.23 కోట్లు. ఆ తర్వాత ఈ రెండు సంవత్సరాల్లో కనీసం 8 శాతం సాధారణ వద్ధి నమోదై ఉంటే, ఈ ఏడాదికి రూ. 1,00,219.69 కోట్లకు చేరుకోవాలి. కానీ వాస్తవంగా వచ్చిన ఆదాయం కేవలం రూ. 86,552.68 కోట్లు మాత్రమే. మరి చంద్రబాబు చెప్పే సంపద సష్టి ఇదేనా?. గతేడాది ఏపీఎండీసీ ద్వారా సమీకరించిన రూ.9 వేల కోట్ల ద్వారా కూడా ఎలాంటి సంపద సష్టి జరగలేదు. గతేడాది ఆదాయాలు తగ్గితే కనీసం ఈ ఏడాదైనా పెరిగేలా చూసుకోవాలి. కానీ చంద్రబాబు కూటమి ప్రభుత్వపు విధానాలు, అవినీతి చర్యల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి వెళ్లింది. ..జీఎస్టీ, సేల్స్ ట్యాక్స్ ఆదాయాలు కూడా 5 శాతం కూడా పెరగలేదు. ఎక్సైజ్ ఆదాయాలు కూడా 8.20 శాతం తగ్గాయి. కూటమి ప్రభుత్వం మద్యం రిటైల్ వ్యాపారాన్ని ప్రైవేటీకరించింది. విచ్చలవిడిగా మద్యం దుకాణాలు, పర్మిట్ రూమలను ప్రవేశ పెట్టింది. అయినప్పటికీ ఆదాయం పెరగకపోగా, తగ్గటానికి కారణం అవినీతి, అక్రమాలే. సేల్ ట్యాక్సుల ఆదాయం ఈ రెండేళ్లలో పెరగకపోగా, ఇంకా తగ్గిపోయాయి. మొత్తం మీద రాష్ట్ర స్వంత పన్ను ఆదాయాలు 3.22 శాతం ప్రతికూల వద్ధిని నమోదు చేశాయి" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

# దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది



- పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సమర్థనీయం కాదన్న రేవంత్‌రెడ్డి
- ఇంధన ధరల పెంపు వల్ల అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావమని వ్యాఖ్య
- మోదీ ప్రభుత్వ నిర్ణయం వల్ల నిత్యావసరాల ధరలకు రెక్కలు
- మోదీ సర్కార్ అసమర్థ పాలన, అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది

**హైదరాబాద్**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్యుల పాలిట పిడుగుపాటులా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరుగుతాయని, అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం పడుతుందన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మోదీ సర్కార్ అసమర్థ పాలన, అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని, యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందని - మిగతా3లో



# డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ టాప్

- ప్రజాస్వామ్యానికి మనది మాతృదేశం: ప్రధాని మోదీ
- ది హేగ్‌లో ప్రవాస భారతీయులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం
- భారత్, నెదర్లాండ్స్ కలిసి భవిష్యత్ సరఫరా వ్యవస్థపై దృష్టి
- సెమీకండక్టర్ తయారీలో భారత్ కీలక ముందడుగు వేసిందన్న మోదీ

# చరిత్రలో ఉంటారో లేదో పాక్ నిర్ణయించుకోవాలి

పొరుగు దేశం పాకిస్థాన్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, భారత్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలు కొనసాగిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఒకవేళ టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పించి భారత్‌పై ప్రయోగిస్తే చరిత్రలో ఉంటారో లేదో పాక్ డిసైడ్ చేసుకోవాలని అన్నారు. దిల్లీలోని మాకెన్ షా సెంటర్‌లో 'యూనిఫామ్ అన్‌వీల్డ్' నిర్వహించిన ఒక ఇంటరాక్టివ్ సెషన్‌లో భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పాల్గొన్నారు. గతేడాది ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు మళ్లీ తలెత్తితే భారత సైన్యం ఎలా స్పందిస్తుందని ఆయనను ప్రశ్నించగా ధీటుగా బదులిచ్చారు.

**ఆపరేషన్ సిందూర్ వార్షికోత్సవం పూర్తి చేసుకున్న వేళ వ్యాఖ్యలు**

పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఇటీవలే ఏడాది పూర్తైంది. ఆపరేషన్ సిందూర్ మొదటి వార్షికోత్సవాన్ని జరుపుకున్న కొద్ది రోజుల తర్వాత సేనా సంవాద్ కార్యక్రమంలో భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం పెంచి పోషిస్తే ఊరుకోబోమని పాకిస్థాన్‌కు గట్టి సందేశాన్ని ఇచ్చారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా దేశ వైఖరిని పునరుద్ఘాటించారు.

**'అత్యంత కచ్చితత్వంతో ఆపరేషన్ సిందూర్'**

అయితే గతంలోనూ ఆపరేషన్ సిందూర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది. ఆపరేషన్ సిందూర్ త్రివిధ దళాల సమన్వయానికి



నిదర్శనమని కొనియాడారు. భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సైనిక సంసిద్ధత ఈ ఆపరేషన్ ద్వారా స్పష్టమైందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలు చేశామని చెప్పారు. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో భారత త్రివిధ దళాలు అత్యంత సమర్థవంతంగా పనిచేశాయని గుర్తు చేసుకున్నారు. ఈ ఆపరేషన్ ద్వారా పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేయగలిగామని పేర్కొన్నారు. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చామని వెల్లడించారు. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించామని వివరించారు. పాకిస్థాన్ చిన్న తప్పు చేసినా భూతల దాడులను ప్రారంభించేందుకు కూడా అప్పట్లో తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగానే ఉన్నా, ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

**పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార దాడి**

కాగా, గతేడాది జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక పర్యటకులపై ముష్కరులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ కాల్పుల్లో 26 మంది టూరిస్టులు మరణించారు. ఈ ఉగ్రదాడికి ప్రతీకారంగా గతేడాది మే 7వ తేదీ తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది భారత్. పాకిస్థాన్, పీఓకేలోని పలు ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై కచ్చితమైన దాడులు చేసింది. దాదాపు 100మంది ముష్కరులను మట్టుబెట్టింది. దీంతో భారత్– పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత సైనిక స్థావరాలు, పౌర నివాసాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడులకు ప్రయత్నించింది. ఆ దాడులను భారత్ సమర్థవంతంగా అడ్డుకుంది. తీవ్ర ప్రతి దాడులకు దిగి పాక్‌కు చుక్కలు చూపించింది. అత్యంత కచ్చితత్వంతో పాక్‌లోని దాదాపు డజను సైనిక స్థావరాలను నేలమట్టం చేసింది. అందులో పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ ఉన్న చక్లాలలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌తో పాటు సర్గొదా, భోలారీ వైమానిక స్థావరాలు కూడా ఉన్నాయి. దాడుల్లో అవి ధ్వంసమైన తీరు ఉపగ్రహ చిత్రాల్లో కనిపించింది. ఆ తర్వాత మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)ల మధ్య ప్రత్యక్ష చర్చలు జరిగాయి. దీంతో భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు తగ్గాయి. అయినప్పటికీ పలు వేదికలపై భారత్‌పై యుద్ధంలో తామే గెలిచామని పాక్ ప్రగల్భాలు పలికింది. వాటిని కూడా భారత అధికారులు సమర్థంగా తిప్పికొట్టారు.

# ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలి

'నీట్' ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్రంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్? చేశారు. లేకుంటే ఈ ఘోర వైఫల్యానికి ప్రధాని మోదీ స్వయంగా వ్యక్తిగత బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సోషల్ మీడియా వేదికగా ఆయన ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. లీక్ కారణంగా 22 లక్షల మంది నీట్ అభ్యర్థుల శ్రమ వృథా అయ్యిందని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కలిసి భారత విద్యా వ్యవస్థను నాశనం చేశాయని ఆరోపించారు. నీట్? పరీక్షకు రెండు రోజుల ముందే ప్రశ్నపత్రం వాట్సాప్‌లో చలామణి అయిన విషయం దేశం మొత్తానికి తెలుసునని, అయితే ఈ విషయం తమకు తెలియదన్నట్లు ధర్మేంద్ర ప్రధాన్ అంటున్నారని ఆయన మండిపడ్డారు. అయితే, తప్పు జరిగిన ప్రతిసారి పేపర్ లీక్ మాఫియా ఎటువంటి శిక్షల్లేకుండా తప్పించుకుంటుంటే, నిజాయతీపరులైన విద్యార్థులు మాత్రం శిక్ష అనుభవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

**'విద్యార్థులు నష్టపోతుంటే మోదీ మాత్రం మౌనంగా ఉన్నారు'**

కేవలం సంపాదన కోసమే ఉన్నత విద్యా సంస్థల్లో తమకు



అనుకూలమైనవారిని నియమిస్తున్నారని రాహుల్ మండిపడ్డారు. దేశంలో 80సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని, సుమారు 2కోట్ల మంది భవిష్యత్ అంధకారంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతమంది విద్యార్థులు నష్టపోతుంటే ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. లీక్ వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

"నిజం ఏమిటంటే బీజేపీ నేతలు, యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై దేశ విద్యా వ్యవస్థను దెబ్బతీశారు. డబ్బు సంపాదించడమే లక్ష్యంగా విశ్వవిద్యాలయాల్లో వైస్? ఛాన్సలర్లుగా, ప్రొఫెసర్లుగా నియామకం అయిన వ్యక్తులతో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ఏర్పరచుకున్న కూటమి ఇది. ఏదైనా విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ కావాలంటే, సబ్జెక్టు పరిజ్ఞానం గానీ, అనుభవం కానీ అవసరం లేదు. కేవలం ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉంటే సరిపోతుందని దేశం మొత్తానికి తెలుసు. మీ సిద్ధాంతం ఆర్?ఎస్?ఎస్? సిద్ధాంతానికి అనుగుణంగా లేకపోతే మీరు వైస్ ఛాన్సలర్ కాలేరు" అని గాంధీ ఆరోపించారు.

**'విద్యార్థులు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నాం'**

ఇదిలా ఉండగా, నీట్–యూజీ పునఃపరీక్ష జూన్ 21న జరుగుతుందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్? పేర్కొన్నారు. పేపర్? లీక్? వివాదం దృష్ట్యా వచ్చే ఏడాది నుంచి ఈ పరీక్ష కంప్యూటర్ ఆధారితంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఒక పత్రికా సమావేశంలో మంత్రి ధర్మేంద్ర మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు అత్యంత ప్రాధానమైన అంశమని, అది బాగుండేలా చూడటమే తమ మొదటి లక్ష్యమని ఆయన అన్నారు. పరీక్ష పారదర్శకంగా నిర్వహించడమే తమ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. నీట్–యూజీ నిర్వహణలో ఎలాంటి అవకతవకలు బయటపడినా అస్సలు సహించమని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. ఇప్పటికే నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై విచారణకు ఆదేశించామని ఆయన చెప్పారు. అయితే, భవిష్యత్తులో విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా, పేపర్? లీక్? వ్యవహారానికి సంబంధించి సీబీఐ అధికారులు ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేశారు.

# డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ టాప్

నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులతో నిర్వహించిన సమావేశంలో భారత పురోగతి, ప్రపంచ సవాళ్లు, భారత్–నెదర్లాండ్స్ సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రవాస భారతీయుల ఉత్సాహం చూస్తుంటే తాను భారత్‌లోని ఏదో పండుగలో పాల్గొన్నట్లుగా అనిపించిందని ప్రధాని వ్యాఖ్యానించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా అక్కడి భారతీయుల కృషి, ప్రతిభ గురించి ఎంతో ప్రశంసిస్తారని చెప్పారు. నెదర్లాండ్స్ ఆర్థిక వ్యవస్థకు భారతీయులు అందిస్తున్న సేవలపై ప్రతి భారతీయుడు గర్విస్తున్నాడన్నారు. ది హేగ్ నగరం భారత్– నెదర్లాండ్స్ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్నో కష్టాలను దాటుకుని అక్కడ స్థిరపడిన భారతీయ కుటుంబాల కథలు కేవలం వలసల కథలు కాదని, అవి అభివృద్ధి, ఆత్మవిశ్వాసానికి ప్రతీకలని అన్నారు. తరాలు మారినా, దేశాలు మారినా భారతీయ కుటుంబ విలువలు, సంస్కృతి మారలేదని కొనియాడారు. డచ్ భాషను స్వీకరించినా తమ మూల భాషలను, సంప్రదాయాలను ప్రవాస భారతీయులు వదల్లేదని అభినందించారు.

ఫలితాలు చెదిరిపోయే ప్రమాదం!

ప్రపంచం ప్రస్తుతం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోందని ప్రధాని మోదీ అన్నారు. ముందుగా కరోనా మహమ్మారి వచ్చిందని, ఆ తర్వాత యుద్ధాలు ప్రారంభమయ్యాయని, ఇప్పుడు ఇంధన సంక్షోభం ప్రపంచాన్ని వేధిస్తోందని తెలిపారు. ఈ దశకం ప్రపంచానికి డిజాస్టర్ల దశకంగా మారుతోందని వ్యాఖ్యానించారు. పరిస్థితులు త్వరగా మారకపోతే గత ఎన్నో దశాబ్దాల అభివృద్ధి ఫలితాలు చెదిరిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రపంచ జనాభాలో పెద్ద వర్గం పేదరికంలోకి జారిపడే పరిస్థితి



రావచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు రెసిలియెంట్ సప్లై చైన్‌పై దృష్టి పెడుతున్నాయని ప్రధాని తెలిపారు. భారత్, నెదర్లాండ్స్ కలిసి విశ్వసనీయమైన, పారదర్శకమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన సరఫరా వ్యవస్థను రూపొందించేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం కోసం రెండు దేశాలు భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని వెల్లడించారు. 21వ శతాబ్దంలో భారత్ అవకాశాల భూమిగా ఎదుగుతోందని ప్రధాని పేర్కొన్నారు. భారత్ ఒకేసారి టెక్నాలజీ ఆధారిత దేశంగా, మానవీయ విలువలను కాపాడే దేశంగా ముందుకు సాగుతోందన్నారు. భారత్ ఎంత పురాతనమో, అంత ఆధునికంగా కూడా మారుతోందని వ్యాఖ్యానించారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రస్తుతం దేశంలో నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయని చెప్పారు. స్టార్టప్ రంగంలోనూ భారత్ వేగంగా ఎదుగుతోందని, ఒకప్పుడు కేవలం నాలుగు యూనికార్న్ కంపెనీలు మాత్రమే ఉండగా ఇప్పుడు 100కు పైగా ఉన్నాయని వెల్లడించారు. సెమీకండక్టర్ రంగంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధాని స్పష్టం చేశారు. దేశంలో ఇప్పటికే సెమీకండక్టర్ ప్లాంట్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు ప్రపంచ మార్కెట్లలో కనిపిస్తాయని తెలిపారు. భవిష్యత్ సాంకేతిక రంగాల్లో భారత్ స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందుకెళ్తోందన్నారు.

**ప్రపంచానికి ప్రజాస్వామ్యానికి భారత్ మాతృదేశం**

అంతర్జాతీయ స్థాయిలో భారత్ ప్రతిష్ఠ పెరుగుతోందని ప్రధాని మోదీ చెప్పారు. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను భారత్ విజయవంతంగా నిర్వహించగలిగిందని పేర్కొన్నారు. ప్రపంచ సమస్యల పరిష్కారంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. భారత ప్రజాస్వామ్య బలం గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. ప్రస్తుతం దేశంలో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారని వెల్లడించారు. ఈయూ దేశాల మొత్తం జనాభాను కలిపినా 64 కోట్ల మంది ఉండరంటూ భారత ప్రజాస్వామ్య విస్తృతిని వివరించారు. ప్రపంచానికి ప్రజాస్వామ్యానికి భారత్ మాతృదేశమని పేర్కొన్నారు. మే 16 తేదీ తన జీవితంలో ప్రత్యేకమని ప్రధాని గుర్తు చేసుకున్నారు. 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడి దేశంలో స్థిరమైన మెజార్టీ ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. ప్రజల విశ్వాసమే తనకు అతిపెద్ద బలం అని పేర్కొన్నారు. 'నేను 'నేను' నుంచి 'మనము' అనే మార్గాన్ని ఎంచుకున్నాను. మీ సంతోషమే నా సంతోషం, మీ అభివృద్ధే నా బాధ్యత' అని అన్నారు. 13 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 12 సంవత్సరాలు ప్రధానమంత్రిగా ప్రజల మద్దతు పొందడం తన అదృష్టమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. కోట్లాది భారతీయుల ఆశీర్వాదమే తనకు శక్తినిస్తోందని తెలిపారు.

## మూడో బిడ్డ పుడితే రూ. 30 వేలు



**(అంకుశం, నరసన్నపేట, మే 16):**

ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పాటించాలని నేనే చెప్పాం. పిల్లలే మనకు సంపద అందుకే ఎక్కువ మంది సంతానం ఉంటే బాగుంటుందని ఇప్పుడు చెబుతున్నా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని తామ్రపల్లిలో స్వర్ణాంధ్ర-- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో పాల్గొని ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తల్లికి వందనం పథకం ద్వారా బడికి వెళ్లే పిల్లలందరికీ ఏడాదికి రూ. 15 వేలు ఇస్తున్నా. ఇంక నుంచి మూడో బిడ్డ పుడితే రూ. 30 వేలు, నాలుగో బిడ్డ పుడితే వెంటనే రూ. 40 వేలు ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. గొడ్డలి పార్టీతో ఉత్తరాంధ్ర అభివద్ధిపై వేటు పడిందని, ప్రజా ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లకుండా ఉత్తరాంధ్రకే వలసలు వచ్చేలా సంకల్పం తీసుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర తో పాటు రాయల సీమ కోస్తా జిల్లాల అభ్యర్థులు అభివద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రోజుకు ఓ డ్రామాతో వచ్చే వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మళ్లీ రాష్ట్రంలో వైకుంఠపాళి వద్దని హెచ్చరించారు. 'రాష్ట్రం పరిశుభ్రంగా ఉండాలనే సంకల్పంతోనే స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టాం. స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ అర్బన్ ప్రాంతాల్లోని రహదారులను శుభ్రపరిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రతినెలా ఒకటో తేదీన పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని అర్హులకు స్వయంగా పింఛన్లు అందించడం ద్వారా ఎంతో ఆనందం కలుగుతోంది. పేదరికం లేని సమాజం , ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. పిల్లలే సంపద అని పిలుపునిస్తున్నాను. 'ప్రజా ప్రభుత్వం వచ్చాక 86 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ క్లియర్ చేశాం. ఈ 23 నెలల్లో 121 లక్షల టన్నుల చెత్త తొలగించాం. జూన్ కల్లా వందశాతం పూర్తవుతుంది. డోర్ టు డోర్ కలెక్షన్ ద్వారా ప్రతీ రోజూ పట్టణాల్లో 7,527 టన్నులు, గ్రామాల్లో 1,430 టన్నుల చెత్తను సేకరిస్తున్నాం. రూ.1,254 కోట్లతో 6 వేస్ట్ టూ ఎనర్జీ ప్రాజెక్టులు 6 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. చెత్త ప్రాసెసింగ్ కోసం రూ.603 కోట్లతో 107 ఇంటిగ్రేటెడ్ ప్లాంట్లు సిద్ధం చేస్తున్నాం. ఇవి అక్టోబర్ నాటికి అందుబాటులోకి వస్తే డంపింగ్ యార్డ్ అనేదే ఉండదు. ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పోలీసులు ఏర్పాటు చేసిన హెల్మెట్ బ్యాంక్ ను చూసి సీఎం అభినందించారు. హెల్మెట్ ధరించి అక్కడే ఉన్న బుల్లెట్ వాహనం అధిరోహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ కీలక నిర్ణయం:

## 9, 10 తరగతుల్లో మూడు భాషల విధానం

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) కీలక నిర్ణయం తీసుకుంది. 9, 10 తరగతుల విద్యార్థులకు త్రిభాషా అధ్యయనాన్ని తప్పనిసరి చేస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది. 2026 జులై 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నట్లు పేర్కొంది. విద్యార్థులు చదివే మూడు భాషల్లో కనీసం రెండు భారతీయ భాషలే ఉండాలని స్పష్టం చేసింది. ఈ కొత్త ఈ విధానం వల్ల విద్యార్థులపై ఎలాంటి అదనపు పరీక్షల భారం పడకుండా ఉండేందుకు సీబీఎస్ఈ మినహాయింపును కూడా ఇచ్చింది. 10వ తరగతి బోర్డు పరీక్షల సమయంలో మూడో భాషకు ఎలాంటి బోర్డు పరీక్ష ఉండదని స్పష్టం చేసింది. సీబీఎస్ఈ విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం, 9వ తరగతి నుంచి విద్యార్థులు మూడు భాషలను చదవాల్సి ఉంటుంది. వాటిని ఆర్1, ఆర్2, ఆర్3గా సీబీఎస్ఈ బోర్డు పేర్కొంది. ఇందులో రెండు భాషలు తప్పనిసరిగా భారతీయ మాతృభాషలై ఉండాలి. విదేశీ భాషలను మూడో భాషను మాత్రమే ఎంచుకునే అవకాశం ఉంటుంది. అదనంగా నాలుగో ఐచ్ఛిక భాషగా కూడా విదేశీ భాషలను తీసుకునే వీలుంటుందని సీబీఎస్ఈ తెలిపింది. జాతీయ విద్యా విధానం 2020, నేషనల్ కరికులమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ సిఫార్సులను అమలులో భాగంగా సీబీఎస్ఈ ఈ నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. అయితే, తొమ్మిదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి వచ్చేవరకు వారు ఎంచుకున్న మూడో భాష కోసం ప్రస్తుతానికి 6వ తరగతికి చెందిన పాఠ్యపుస్తకాలనే ఉపయోగించాలని తెలిపింది. స్థానిక లేదా రాష్ట్రస్థాయికి చెందిన పద్యాలు, చిన్న కథలు, నవలలు వంటి సాహిత్య అంశాలను అదనంగా చేర్చి బోధించాలని స్పష్టం చేసింది. జూన్? 15 నాటికి మార్గదర్శకాలు విడుదల చేస్తామని సీబీఎస్ఈ ప్రకటించింది. 19 అధికారిక భారతీయ భాషలకు సంబంధించిన 6వ తరగతి మూడో భాష పాఠ్య పుస్తకాలను జులై 1లోపు అందుబాటులోకి తెస్తామని స్పష్టంచేసింది. మూడో భాషకు సంబంధించిన మూల్యాంకనం స్కూల్ స్థాయిలోనే జరుగుతుందని, ఆ మార్కులను సీబీఎస్ఈ సర్టిఫికెట్‌లో పొందుపరుస్తామని తెలిపింది. జాతీయ విద్యావిధానం మార్గదర్శకాలతోపాటు విద్యార్థులకు బహుభాషలపై అవగాహన కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీబీఎస్ఈ ప్రకటించింది.

**ఉపాధ్యాయుల కొరతపై ప్రత్యామ్నాయ మార్గాలు**

అలాగే, భాషా ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు కూడా సీబీఎస్ఈ పలు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించింది. సమీప పాఠశాలలతో ఉపాధ్యాయుల భాగస్వామ్యం, వర్చువల్ క్లాసులు, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల సేవలు, అర్హత కలిగిన పోస్ట్ గ్రాడ్యుయేట్ల నియామకం వంటి తాత్కాలిక చర్యలు చేపట్టవచ్చని పేర్కొంది. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు (సీడబ్ల్యూఎస్ఎన్), విదేశాల్లో ఉన్న సీబీఎస్ఈ పాఠశాలలు, విదేశాల నుంచి భారత్‌కు తిరిగి వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక సడలింపులు ఉంటాయని సీబీఎస్ఈ ప్రకటించింది. ఇక, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) సిఫార్సులకు అనుగుణంగా, సీబీఎస్ఈ ఈ ఏడాది నుంచే 10వ తరగతి విద్యార్థులకు రెండు బోర్డు పరీక్షలను ప్రవేశపెట్టింది. మొదటి పరీక్ష ఫిబ్రవరి–మార్చిలో, రెండోది మే నెలలో జరపాలని నిర్ణయించారు. అయితే, మొదటి పరీక్షకు విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలని అధికారులు సూచించారు. ఈసారి భారతదేశవ్యాప్తంగా 8,074 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 24.71 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. 93.70 శాతానికి పైగా విద్యార్థులు 10వ తరగతి బోర్డు పరీక్షలో ఉత్తీర్ణులు కాగా, వీరిలో 55,000 మందికి పైగా 95 శాతానికి పైగా ఉత్తీర్ణత సాధించారు

## బొద్దింకల్లా మారిన నిరుద్యోగులు

నిరుద్యోగులు బొద్దింకల్లా మారి వ్యవస్థపై దాడి చేస్తున్నారని తాను చేసిన వ్యాఖ్యలపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వివరణ ఇచ్చారు. మీడియాలోని ఒక వర్గం తన మౌఖిక వ్యాఖ్యలను వక్రీకరించి, దేశ యువతపై విమర్శలుగా తప్పుగా చిత్రీకరించిందని అన్నారు. నకిలీ, బోగస్ డిగ్రీలతో లాయర్ వంటి వృత్తులలోకి ప్రవేశించిన వారినుద్దేశించి తాను ఆ వ్యాఖ్యలు చేశానని చెప్పారు. దేశ యువత పట్ల తాను ఎంతగానో గర్వపడుతున్నానని వెల్లడించారు. ఓ కేసు విచారణ సందర్భంగా తాను చేసిన వ్యాఖ్యల వివాదస్పదం కావడంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. "శుక్రవారం ఒక కేసు విచారణ సందర్భంగా నేను చేసిన మౌఖిక వ్యాఖ్యలను మీడియాలోని ఒక వర్గం వక్రీకరించిన తీరు చదివి నేను బాధపడ్డాను. నకిలీ, బోగస్ డిగ్రీలతో లాయర్ వంటి వృత్తిలలోకి ప్రవేశించిన వారిని నేను ప్రత్యేకంగా విమర్శించాను. అలాంటి వ్యక్తులే మీడియా, సోషల్ మీడియా, ఇతర ఉన్నత వృత్తులలోకి కూడా చొరబడ్డారన్నాను. అలాంటివారిని పరాన్నజీవులతో పోల్చాను. నేను మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారం. దేశ

అంకుశం
సాయంకాలం దినపత్రిక
శనివారం 16 మే 2026

# వైభవోపేతంగా శ్రీ గోవింద రాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

- బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర
- ఆధ్యాత్మిక శోభ కనిపించేలా ఏర్పాట్లు
- మే 27న గరుడ సేవ -- మే 30న రథోత్సవం





**అంకుశం న్యూస్ తిరుపతి మే 16:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మే 23 నుండి 31వ తేదీ వరకు అత్యంత వైభవంగా, మరింత ఆధ్యాత్మిక శోభ కనిపించేలా నిర్వహించనున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను టిటిడి జేఈవో లు శ్రీ వి వీరబ్రహ్మం, డా. ఎ.శరత్, సివిఎస్వో కే వి మురళీకృష్ణ లతో కలిసి టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర శనివారం ఆవిష్కరించారు. తిరుపతిలోని టీటీడీ నివాస గృహంలోని ఈవో ఛాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాలు భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయ వైభవాలకు ప్రతీకగా నిలిచేలా అన్ని శాఖలు సమన్వయంతో విశేష ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో కళ కళ లాడేలా చలువ పందిళ్లు, ఆకర్షణీయమైన విద్యుత్ అలంకరణలు, రంగురంగుల ముగ్గులు, పుష్పాలంకరణలు, వైట్ పెయింటింగ్, సాంప్రదాయ చిత్రకళా అలంకరణలు, ఎల్ఈడీ స్క్రీన్లు తదితర ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. మే 22న సాయంత్రం 5.30 గంటల నుండి 8 గంటల వరకు అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. మే 23న ఉదయం 7.35 గంటల నుండి 8.49 గంటల వరకు మిథున లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు. అదే రోజు రాత్రి పెద్దశేష వాహనంపై స్వామివారు భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు నిర్వహించనున్న వాహనసేవలు భక్తి పారవశ్యాన్ని పంచనున్నాయి. ముఖ్యంగా మే 27న గరుడవాహన సేవ, మే 30న రథోత్సవం బ్రహ్మోత్సవాలకు ఆకర్షణగా నిలవనున్నాయి.

**వాహనసేవల విశేషాలు**

24.05.2026 -- ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం25.05.2026 -- ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరివాహనం26.05.2026 -- ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం 27.05.2026 -- ఉదయం మోహినీ అవతారం, రాత్రి గరుడ వాహనం28.05.2026 -- ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజ వాహనం29.05.2026 -- ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం 30.05.2026 -- ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం 31.05.2026 -- ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, ఆలయ అర్చకులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాయలసీమ వెనుక బాటుకు కారణం చంద్రబాబు, జగన్ రెడ్డి లు కాదా..

- 2014 నుంచి మీరే కదా ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రు లు..
- మరి ఎందుకు అభివృద్ధి చెందలేదు సమాధానం చెప్పండి.
- లేదా మీ అంతరాత్మ కు సమాధానం చెప్పుకోండి..
- ఇద్దరు నేతలకు డా. పోతుల నాగరాజు డిమాండ్..

**అనంతపురం జిల్లా అంకుశం న్యూస్ మే :16:** రాయలసీమ ఎందుకు వెనుకబడి ఉందో ముఖ్యమంత్రులు గా పనిచేసిన చంద్రబాబు, వై ఎస్ జగన్ లు సమాధానం చెప్పాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పోతుల నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం అనంతపురం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో వనరులు లేవా.. ఆదాయం లేదా.. ప్రజలు పన్నులు కట్టలేదా.. బడ్జెట్ లో నిధులు కేటాయించ లేదా మరి ఎందుకు అభివృద్ధి చేయలేదు.. ఎందుకు అభివృద్ధి కాలేదు అని పోతుల నాగరాజు ప్రశ్నించారు. రాయలసీమ వెనుకబాటు తనం మీకు అధికారం లేనప్పుడు మాత్రమే గుర్తుకు వస్తుందా అని అడిగారు. అధికారం లో ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో ఉన్న సహజ వనరులను ఏవిదంగా దోచుకొవాలి, అది మన వాళ్ళకు ఎలా వాటాలు పంచాలి అని మాత్రమే మీకు గుర్తుకు ఉంటుందా అని ఎద్దేవా చేశారు. మీరు అధికారంలో ఉన్నపుడు సాగునీటి ప్రాజెక్టులు ఎందుకు గుర్తుకురావు, పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వారికీ సహాయం చేయాలని ఎందుకు గుర్తుకు రాదని ప్రశ్నించారు. ప్రతి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒకమాట మాట్లాడుతూ ఇలా ఎన్ని సంవత్సరాలు ప్రజలను మోసం చేస్తారో రెండు పార్టీల నేతలు సమాధానం చెప్పాలన్నారు. 2014 నుంచి దాదాపు 30 లక్షల కోట్ల రూపాయలకు పైగా ఈ గ్రేటర్ రాయలసీమ ప్రజా ప్రతినిధులు కొల్ల గొట్టారన్నారు. ఈ ఆరు జిల్లాలలో ఉన్న విలువైన ఖనిజ సంపద నుంచి దాదాపు 20 లక్షల కోట్ల రూపాయలకు పైన




మీరు సంపాదించి నది వాస్తవం కాదా అని అన్నారు. ప్రభుత్వ నిధులను అభివృద్ధి పేరుతో ఖర్చు చేసిన వాటిలో దాదాపు 3లక్షల అవినీతి సొమ్ము, ప్రజలకు నాణ్యమైన విద్య అని, వైద్యం అని ప్రయివేట్ కార్పొరేట్ సంస్థలను మీరు మీ అనుచరులు మీ బంధువులు ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రజల నుంచి దాదాపు 6 లక్షలు కోట్ల రూపాయలు ప్రజల నుంచి మీరు లబ్ది పొందినది వాస్తవం కాదా అని అన్నారు. చివరికి దేవుళ్ళ హుండీల ఆదాయం, దేవాదాయ భూముల ద్వారా 3 లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారని అన్నారు. ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యే లుగా ఎమ్మెల్సీ లుగా, ఎంపి లుగా ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు మీ పార్టీ ప్రతినిధులు కొల్ల గొట్టినది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాయలసీమ ప్రజలకు సరైన విద్య లేదు, వైద్యం లేదు, ఉపాధి లేదు, ఉద్యోగాలు లేవు, తాగడానికి మంచి నీళ్లు లేవు, సరైన మౌలిక వసతులు లేవు మరి ఎక్కడ ఖర్చు చేశారు బడ్జెట్ నిధులు, మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయం, దేవుళ్ళ హుండీ నుంచి వచ్చే ఆదాయం, ప్రకృతి వనరుల నుంచి వచ్చే ఆదాయం, పరిశ్రమలు నుంచే వచ్చే ఆదాయం ఎవరికి ఖర్చు చేశారు. అది ఎవరి అకౌంట్ లలో జమ అయ్యిందో చెప్పాలన్నారు. ప్రజా ప్రతినిధులకా, అధికారులకా, కాంట్రాక్ట్ ర్లకా, మీడియా యాజమాన్యంకు చేరిందా సమాధానం చెప్పాలన్నారు. మిమ్మల్ని ప్రజాప్రతినిధులుగా చేసిన ప్రజలను విధ్వంసం చేస్తూ, అక్రమ సంపదను దాచుకోవడానికి విదేశాల్లో పర్యటన చెస్తున్నారనీ, మరి రాయలసీమ ను, రాయలసీమ ప్రజలను ఎందుకు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయరని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు రెండు పార్టీ ల అధ్యక్షులను ముఖ్య మంత్రులుగా పని చేసిన పెద్ద మనుషులను సూటిగా అడుగుతున్నామని, ప్రజలకు సమాధానం చెప్పలేక పోతే మీ అంతరాత్మకు సమాధానం చెప్పుకోవాలని తెలిపారు.

# అనంతలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం

- లితానగర్, గాయిత్రీ నగర్ లలో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అంకుశం న్యూస్ అనంతపురం మే 16:** 23నెలల్లో అర్బన్ నియోజకవర్గంలో కేవలం మౌళిక వసతుల కల్పనకే రూ.180ఖర్చు చేశామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలన మొత్తంలో ఇంత ఖర్చు చేయలేదన్నారు. నారాయణపురం పంచాయతీ పరిధిలోని లలితానగర్, గాయిత్రీ నగర్ లో ఆయన శనివారం సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు వేయడంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. 15ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించారని.. ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇక్కడ కాలనీలు ఏర్పడి 15ఏళ్లు గడుస్తున్నా.. కనీస మౌళిక వసతలు కల్పించలేదన్నారు. ఈ విషయం నా దృష్టకి వచ్చిన వెంటనే రూ.2కోట్లతో రోడ్లు వేయించామని.. ఇంకా రూ.3కోట్ల పనులు చేపట్టామన్నారు. ఒక్క నారాయణపురంలోనే రూ.16కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇంకా 8కోట్లతో డ్రైనేజీలు నిర్మించాలని.. జిల్లా కలెక్టర్ కు నిధుల కోసం విజ్ఞప్తి చేశామని.. త్వరలోనే అవి మంజూరవుతాయన్నారు. గత ప్రభుత్వం 10లక్షల కోట్లు అప్పులు పెట్టడం వలన నిధుల సమస్య ఉందని.. అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాస్తున్నారన్నారు. నారాయణపురం పంచాయతీకి ఇప్పటి వరకు మున్సిపల్ నీరు అందలేదని.. ఇటీవల 16ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ ప్రారంభించామని.. దీని ద్వారా పంచాయతీకి తాగునీరు అందిస్తాన్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని ఈ నెల 23నెలల్లోనే చేసి చూపిస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో దివాకర్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, క్లస్టర్ ఇంచార్జ్ డిష్ నాగరాజు, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, యూనిట్ ఇంచార్జ్ రఘు, వరాలమ్మ, వెంకటలక్ష్మి, అశ్విని, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ కు ఘనంగా సన్మానం!

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 16:** ధర్మవరం ప్రగతి కోసం ఎంతో కృషి చేస్తూ పేద విద్యార్థుల కోసం ఐ ఏ ఎస్ ఐ పి ఎస్ శిక్షణ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది లక్ష్మయ్య ఐ ఏ ఎస్ అకాడమీ వారిచే సంస్కృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు లో మంత్రి సత్య కుమార్ ను పలువురు ఘనంగా సన్మానం చేశారు. ధర్మవరం లో ఇలాంటి శిక్షణ ఏర్పాటు చేసిన మంత్రి సత్య కుమార్ ను రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ మనసారా అభినందించారు



## స్వచ్ఛ రాయదుర్గం లక్ష్యంగా పని చేయాలి

- : రాయదుర్గం మున్సిపాలిటీలో ఒకరోజు ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అంకుశం న్యూస్ అనంతపురం, మే 16 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం- ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాయదుర్గం మున్సిపాలిటీలో చేపట్టిన ఒకరోజు ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్ ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు.

- ఈ సందర్భంగా ఓ ఆనంద్ మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు జిల్లా వ్యాప్తంగా ఐదు మున్సిపాలిటీలలో ఒకరోజు ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించడం జరిగిందని, ప్రతిరోజు శానిటేషన్ సిబ్బంది పారిశు ధ్య పనులు చేస్తుంటారని, కానీ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 24 గంటల సమయంలో ఎక్కడైతే మనకు కనిపించే కుప్పలు ఉన్నాయో అవన్నీ ఒకరోజు ఇంటెన్సివ్ గా చెత్త తీయాలనే ఉద్దేశంతో శానిటేషన్ డ్రైవ్ చేయటం జరిగిందన్నారు. రాయదుర్గంలో పలు చోట్ల ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్ ని తనిఖీ చేశామన్నారు. రాయదుర్గంలో సుమారు లక్ష టన్నుల దాకా బయో-రెమిడియేషన్ జరుగుతున్నాయని, దానిలో 25,000 టన్నులు ఇప్పటికి కాగా, ఇంకా 75,000 టన్నుల దాకా చేయాల్సినవి ఉన్నాయని, వచ్చే ఒకటీ రెండు నెలల్లో బయో-రెమిడియేషన్ పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. చాలా చోట్ల ప్రజలు తమ ఇంటిని శుభ్రంగా ఉంచుకునే దిశలో ఏవైతే షాపుల నుంచి తీసుకున్న ప్లాస్టిక్ వ్యర్థాలు తదితర రకరకాల ఐటమ్స్ కావచ్చు వాటిని సైడ్ డ్రైన్స్‌లో పారేయడం జరుగుతోందని, ప్రజలు కూడా కొంతవరకు మున్సిపల్ సిబ్బందికి సహకారం అందిస్తే 'స్వచ్ఛ ఆంధ్ర' అనే కార్యక్రమం ద్వారా స్వచ్ఛ రాయదుర్గం సాకారం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని, ఇందుకు ప్రజల సహకారం అందించాలని కోరారు. చాలా చోట్ల వేకెంట్ ల్యాండ్ (ఖాళీ స్థలాలు)లో చెత్తకుప్పలు కనిపిస్తున్నాయని, ఖాళీ స్థలాలలో ఎక్కడ కూడా చెత్తకుప్పలు పెట్టుకోవడానికి వీల్లేదని, అలాచేస్తే వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకొని, వాళ్ళ మీద పెనాల్టీలు వేయడానికి కూడా చట్ట ప్రకారం అవకాశం ఉందన్నారు. ఖాళీ స్థలాల్లో చెత్త కుప్పలు కనిపిస్తే అలాంటి వారికి నోటీస్ లు పంపాలని మున్సిపల్ కమిషనర్‌కి ఆదేశం ఇవ్వడం జరిగిందన్నారు. ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవడం ఆ స్థలం యజమాని బాధ్యత అని, వారు ఆ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, తహసీల్దార్ హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు బసివిరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించిన ప్రముఖులు

చింతా దొరబాబు బృందానికి కృతజ్ఞతలు, అభినందనలు



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే16:** వేలాదిమంది ప్రజలకు నివాస స్థలాలు అందించి ఆదుకోవడమే కాకుండా రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన ఎత్తైన గోపురాలు లో ఒకటిగా పేరుగాంచిన గొల్లల మామిడాడ శ్రీ సూర్యనారాయణమూర్తి ఆలయాన్ని నిర్మించిన గొప్ప మహనీయులు కొవ్వూరి బసివిరెడ్డి అని వైయస్సార్ సిపి నేతలు కొనియాడారు. శనివారం పెదపూడి మండలం గొల్లల మామిడాడ లో అపర దాన కర్ణుడు కొవ్వూరి బసివిరెడ్డి విగ్రహానికి వైఎస్ఆర్సిపి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహోన్నత వ్యక్తి మహోన్నత వ్యక్తి బసివిరెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టించి, ఆయన స్మృతిని సజీవంగా ఉంచిన చింతా దొరబాబు, వారి మిత్ర బృందానికి వైయస్ఆర్సీపీ నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పడాల సత్యనారాయణ రెడ్డి, అద్దంకి ముక్తేశ్వరరావు, జడ్పిటిసి పేపకాయల వెంకటలక్ష్మి వెంకటరమణ, ఎంపీపీ కేతా తులసి, నాగులమల్లి వీరభద్ర రావు, కోసూరి శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమం"




**అంకుశం న్యూస్ ధర్మవరం మే 16:** ధర్మవరం పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. బి. గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, డా. కె.ప్రభాకర్ రెడ్డి గారి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతు.. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా "ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్"కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ప్రభుత్వ సంస్థలు, విద్యా సంస్థలు, గ్రామాలు మరియు పట్టణాలను ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు కాలుష్య రహితంగా మార్చడమని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకం తగ్గించడంపై అవగాహన కల్పించాలని, ముందుగా మన కుటుంబ సభ్యులకు, పొరుగు వారికి తెలియచేయలని విద్యాసంస్థలు మరియు ప్రభుత్వ కార్యాలయాలను "వ్యర్థ రహిత" కేంద్రాలుగా తయారుకావాలని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రభుత్వాలు యేనలేనికృషి చేస్తున్నాయని తేలిపారు. డా.బి. గోపాల్ నాయక్, ప్లాస్టిక్ సంచుల బదులు బట్టల సంచుల వాడకాన్ని ఉపయోగించాలనీ విద్యార్థులకు తెలియజేసారు. అనంతరం కళాశాలలో ప్లాస్టిక్ మరియు వ్యర్థాలను తొలగించి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చెశారు.

ఈ కార్యక్రమంలో డా.బి. గోపాల్ నాయక్, బి.ఆనంద్, జి.మీనా, జి. ధనుంజయ,, ఎస్ ఒబులపతి, వెంకట లక్ష్మి, గంగా, నల్లమ్మ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.